క్లుప్తంగా

కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి సింగరేణి క్వార్టర్స్‌లో కమ్యూనిటీహాల్ నిర్మించాలని కొత్తగూడెం ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రజాక్ కోరారు. శనివారం క్వార్టర్లను పరిశీలించి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్వార్టర్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంకా మౌళిక సదుపాయాలు కల్పించటంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉందని ఆరోపించారు. జీఎం కార్యాలయాన్ని ప్రారంభించకపోవటం వల్ల ఇక్కడి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు చెన్నకేశవరావు, గౌస్, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

మధిర: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని చంద్రయాన్ 3లో భాగస్వాములైన లక్ష్మీనారాయణ తెలిపారు. మధిర హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో శనివారం ఇస్రో సంస్థలో చంద్రయాన్-3 రూపకర్తల్లో ఒకరైన ఆయన లైవ్‌లో మాట్లాడారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. అంతేకాకుండా విద్యార్థుల భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా చక్కటి సూచనలు, సలహాలు అందించారు. పాఠశాలలో చక్కటి ప్రోగ్రాం నిర్వహించిన నిర్వాహకులు ఉపాధ్యాయుడు శంకర్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

108 టెక్నీషియన్‌కి స్టార్ ఈఎంటీగా అవార్డు


అవార్డు అందుకుంటున్న రవి

కల్లూరు: కల్లూరు మండలానికి చెందిన 108 ఎమర్జెన్సీ టెక్నీషియన్‌గా పని చేస్తున్న పర్వత రవికి స్టార్ ఈఎంటీగా రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ చేసి 16 రోజులు అయిన సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, కృష్ణారావు, నాగేశ్వరరావు, వల్లభనేని పవన్, దురిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై వేటు

మధిర: మధిర మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగిపై వేటుపడింది. కొంత కాలంగా మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. వారిలో ఒక ఉద్యోగిని మున్సిపల్ అధికారులు విధుల నుంచి బహిష్కరించారు.

హైవే పనుల్లో ఇంజనీర్‌కు ప్రమాదం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం సదాశివునిపేట శివారులో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనిప్రదేశం ఓ ఇంజనీర్‌కు శుక్రవారం రాత్రి తీవ్ర గాయాలయ్యాయి. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఇంజనీర్ అజయ్ ప్యానల్ ఎలక్షన్ చేస్తుండగా పొట్టభాగంలో ఢీకొనడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో ఆయనను సత్తుపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలుశిక్ష

కారేపల్లి: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఓ యువకుడికి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువడిందని ఎస్‌ఐ ఎన్.రాజారాం తెలిపారు. కామేపల్లి మండలానికి చెందిన యువకుడు ఇటీవల మద్యం సేవించి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడని పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా ఒక రోజు జైలు శిక్ష విధించారని తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు జెడ్పీ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల్లో ఇటీవల పదోన్నతుల బదిలీపై పలు చోట్లకు వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం మీనవోలు పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ ఉపాధ్యాయుల సేవలను ఎర్రుపాలెం, మధిర ఎంఈవోలు మురళీమోహన్‌రావు, ప్రభాకర్‌రావులు ప్రశంసించారు. కార్యక్రమంలో రామన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జయరాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వహస్తాలతో అభిషేకం


మృత్యుంజయ స్వామి ఆలయం (ఇన్‌సెట్) ఆలయంలో స్వామివారు

సండే స్పెషల్

- కాశీ నుంచి మధిరకు శివలింగం
- కాశీ మాదిరిగానే ఆలయ పరిసరాలు
- పంచముఖ ద్వారాలు ఉన్న దేవాలయం

మధిర: మధిర శివయ్యకు భక్తులు స్వయంగా అభిషేకం చేస్తుంటారు. మధిర పట్టణంలోని వైరా నది ఒడ్డున శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయ గర్భగుడిలోకి భక్తులు నేరుగా వెళ్లి అభిషేకం చేసుకునే అవకాశం ఉంది. పంచముఖ ద్వారాలతో కాశీలో మాదిరిగా పడమర దిక్కున వైరా నది, ఉత్తరం దిక్కున శ్మశానం ఉండి చిన్న కాశీగా పేరు పొందుతుంది. భక్తుల కోరికలు తీర్చే గొప్ప పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న మధిర శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయానికి పలు ప్రత్యేకతలు ఉన్నాయి.

శివలింగం విశిష్టత..

తమిళనాడు రాష్ట్రంలోని మధురై పుణ్యక్షేత్రంలో శివలింగాన్ని ప్రతిష్టించేందుకు కాశీ నుంచి రైలులో పంపించిన శివలింగం మధురైకి చేరుకోవాల్సి ఉండగా అనుకోనివిధంగా మధిర రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. మధురైకి బదులుగా మధిరకు శివలింగం వచ్చి విషయం భక్తులకు తెలిసింది. ఆ పరమశివుడే తన ఆత్మ రూపంలో మధిరలో కొలువుదీరేందుకు వచ్చాడని ప్రగాఢ విశ్వాసంతో భక్తులు రైల్వేస్టేషన్‌లోనే ఆ శివలింగానికి పూజలు నిర్వహించారు. వెంటనే శివలింగ ప్రతిష్ఠకు సన్నాహాలు చేశారు. కాశీ నుంచి అనూహ్యంగా మధిరకు చేరుకున్న శివలింగాన్ని ప్రతిష్ఠించేందుకు మధిర పట్టణంలో పడమర వైపున నదీ ప్రవాహం, ఉత్తరం వైపు శ్మశానం కలిగి ఉన్న స్థలాన్ని ఎంపిక చేసి మధిర ప్రజలు శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయం పేరుతో 1965 మార్చి ఒకటిన శని త్రయోదశి రోజున ప్రతిష్ఠించారు.

కాశీ మాదిరిగానే..

కాశీలో మాదిరిగా నిత్య పూజలు అందుకుంటున్న విధంగానే మధిరలో కూడా భక్తులచే నిత్య పూజలు అందుకుంటూ మరో కాశీ మాదిరిగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా నిలిచింది. ఈ ప్రాంతం అంతటి పవిత్రమైన స్థలం అని ఇక్కడి భక్తుల విశ్వాసం. స్వచ్ఛమైన మనసుతో భక్తులు కోరిన కోరికలను తీరుస్తూ నిత్యం ధూప దీప నైవేద్యాలతో స్వామి వారు పూజలు అందుకుంటున్నారు.

శివరాత్రి జాతర..

శివరాత్రి తిరునాళ్లను ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహిస్తారు. భక్తులు నేరుగా ఆలయంలోకి వెళ్లి శివలింగానికి అభిషేకాలు చేసే అవకాశం ఉండటంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తజనం వేల సంఖ్యలో హాజరవుతుంటారు. భారీగా బొమ్మల దుకాణాలు, జాయింట్ వీల్స్, తదితర వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. ప్రతి శివరాత్రికి అర్ధరాత్రి 12 గంటలకు శ్రీ మృత్యుంజయ స్వామి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. శివరాత్రికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా తాటాకు పందిళ్లు, క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. మడుపల్లి గ్రామానికి వెళ్లేందుకు వైరా నదిలో ప్రత్యేక రహదారి నిర్మిస్తున్నారు. భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. గత 60 ఏళ్లుగా భక్తులు వైరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తమ పూర్వీకులకు ఇక్కడ పిండ ప్రధానం చేసి మొక్కులు తీర్చుకోవడం విశేషం.

ఆలయ ప్రత్యేకత..

భక్తుల సాయంతో 2021లో ఆలయ పనులు చేపట్టి, 2023 ఫిబ్రవరి 5న పనులు పూర్తిచేసి ధ్వజస్తంభాన్ని పునఃప్రతిష్ఠ చేశారు. అయితే ఈ ఆలయ గర్భగుడికి నాలుగు దిక్కుల ద్వారములను ఏర్పాటు చేయడంతో భక్తులు స్వయంగా స్వామికి అభిషేకం చేసుకునే అవకాశం ఉంది. గర్భాలయంలోనే శివలింగానికి నైరుతి మూలలో శ్రీ గురుదత్త స్వామి విగ్రహం ఉండటం ఇక్కడి విశిష్టత. అదేవిధంగా ఈ ఆలయంలో గంగా పార్వతీ సమేత శ్రీ మృత్యుంజయ స్వామి శివలింగంతో పాటు పార్వతి దేవి అమ్మవారు, విఘ్నేశ్వర, దత్తాత్రేయ, పంచముఖ ఆంజనేయ, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలతో ఉన్న ఈ దేవాలయంలో నవగ్రహాలు కూడా కొలువై ఉన్నాయి. ఈ దేవాలయం పక్కనే రజాకార్ల తూటాలకు బలైన వానరానికి నిర్మించిన దేవాలయంలో కూడా నిత్యం పూజలు నిర్వహించడం మరో విశిష్టత. ప్రతి ఏడాది వైభవంగా కార్తీక పౌర్ణమి, మహాశివరాత్రి పర్వదినాల్లో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.


వానరానికి నిర్మించిన గుడి

వైద్యశిబిరం విజయవంతం

ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యాన..


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, తదితరులు

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన హైదరాబాద్ యశోద ఆస్పత్రి, ఖమ్మం వాసం ఐకేర్ ఆస్పత్రులు కలిసి సత్తుపల్లిలో శనివారం ఫొటో, వీడియో గ్రాఫర్లకు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించి అసోసియేషన్ సేవలను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, ట్రెజరర్ తిరుపతిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కనకారావు, సీనియర్ ఫొటో గ్రాఫర్లు, తిరుమలరావు, సతీష్, హరినాద్, సుమాంజలి రాము, హరీష్, భాష, మురళీ, మూర్తి, రాంబాబు, ప్రభాస్, నరేష్, పరిమి వెంకటేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, కల్కి వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, రాఘవాచార్యులు పాల్గొన్నారు.

మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయంలో..


కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ట్రైయినీ ఐపీఎస్ అధికారి, సీఐ

మధిర: మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పోలీస్ కుటుంబ సభ్యులకు శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ట్రైయినీ ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి, సీఐ మధు ప్రారంభించారు. ఖమ్మంకు చెందిన శరత్ మాక్సిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పోలీస్ కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన..

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి స్థానిక టీవీఎం పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ట్రైయినీ ఐపీఎస్ రిత్విక్ సాయి, సీఐ మధు తదితరులు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు.

చివరి భూములకు నీరు అందించాలి


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న మధిర ఏడీఏ విజయ్ చంద్ర

చింతకాని: ఆయకట్టు చివరి భూములకు సాగర్ జలాలు అందించాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకుడు విజయ్‌చంద్ర.. ఎన్నెస్పీ అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని నాగిలిగొండ, ప్రొద్దుటూరు, నేరడ, తిమ్మినేనిపాలెం గ్రామాల్లోని సాగర్ ఆయకట్టు పరిధిలోని పంట పొలాలను, మక్కలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వార బందీ పద్ధతిలో విడుదల చేస్తున్న సాగర్ జలాలను రైతులు సక్రమంగా తమ పంట పొలాలకు వినియోగించుకోవాలని తెలిపారు. సాగర్ జలాలను ఆయకట్టు ఎగువన ఉన్న రైతులు కాలువ చివరి భూముల వరకు వెళ్లే విధంగా చూడాలని కోరారు. సాగర్ జలాల వినియోగంపై ఏర్పాటు చేసిన మండల, గ్రామ కమిటీలతో కలిసి పర్యవేక్షణ చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మానస, ఎన్నెస్పీ ఏఈ సందీప్, వ్యవసాయ విస్తర్ణాధికారులు రాము, తేజ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్


ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను సత్కరిస్తున్న గిరిజన సంఘం, బంజారా సంఘం నాయకులు

వైరా: గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ అని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా 20వ వార్డులో శనివారం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహించగా.. ఆయన పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజనులు నిర్వహించిన భోగ్ బండారో హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలు ఐక్యంగా ఉండాలని, అభివృద్ధి చెందాలని సేవాలాల్ కృషి చేశారని తెలిపారు. నాయకులు రాజశేఖర్, సీతారాములు, రామారావు, రంగారావు, జైపాల్, అశోక్, గంగారావు, నరసింహారావు, కృష్ణారావు, రత్నం, గీతశ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మిర్చి బోర్డు సాధనే లక్ష్యంగా ఉద్యమం

కొణిజర్ల: ఖమ్మం నగరంలో మిర్చి బోర్డు ఏర్పాటే లక్ష్యంగా రైతులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం (సీపీఐ) జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అన్నారు. శనివారం కొణిజర్ల దొండపాటి భవన్‌లో నిర్వహించిన కొణిజర్ల గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చి రైతులకు కష్టాలే మిగిల్చిందన్నారు. పంట చేతికొచ్చే నాటికి ధర పతనం కావడంతో రైతులకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. మార్చి ఒకటిన కొణిజర్లలో నిర్వహించే రైతు సంఘం మండల మహాసభకు రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దడిపిన్ని వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా తుప్పతి రామారావులతో పాటు మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు స్వర్ణ రమేష్, తండు సోమయ్య, తుప్పతి రామారావు, కొమ్మినేని వెంకయ్య, తోటపల్లి సీతారాములు, అడపా వెంకటేశ్వర్లు, రాయల వెంకయ్య, సూరంపల్లి రమేష్, కృష్ణయ్య,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

పాఠశాలకు ఫర్నీచర్..


పాఠశాలకు అందించిన రూ.4 లక్షల విలువైన ఫర్నీచర్

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ఎన్‌టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.4 లక్షల విలువైన ఫర్నీచర్‌ను హైదరాబాద్ నోస్ ల్యాబ్ నిర్వాహకులు శనివారం వితరణ చేశారు. డెస్క్ బెంచీలు, బీరువాలు అందించారు. నోస్ ల్యాబ్ సంస్థకు పాఠశాల హెచ్‌ఎం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు..

మధిర: నక్కలగరువు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం మధిర సంధ్య మోటార్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి భోజన ప్లేట్లను వితరణగా అందజేశారు. దీంతో దాతను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగార్జునరావు, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వైద్య ఉద్యోగి లక్ష్మీనారాయణ, మల్లికార్జున పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఆటవస్తువులు..


వైరా: వైరా సుందరయ్య నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి నల్లగొండ పట్టణానికి చెందిన రేపాల మదన్‌మోహన్ సహకారంతో లయన్స్‌క్లబ్ వైరా వారు ఆటవస్తువులు వితరణ చేశారు. గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కాపా మురళీ కృష్ణ హాజరై చిన్నారులకు ఆటవస్తువులు అందజేశారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సునీత, లయన్స్‌క్లబ్ సభ్యులు ప్రభాకర్‌రావు, నాగేశ్వరరావు, రాజారావు, కృష్ణార్జునరావు, సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితురాలికి..


బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరా: వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె రాణి గత కొంత కాలంగా కేన్సర్‌తో బాధ పడుతుంది. ఆమె ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ నాయకుడు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో రాణికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25వేలు సాయం అందించారు. భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎలీషా, జాకోబ్, వెంకన్న, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

శ్రీపెద్దమ్మతల్లి ఆలయానికి బీరువా..


బీరువా అందిస్తున్న దాతలు

కారేపల్లి: కారేపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీపెద్దమ్మ తల్లి ఆలయానికి కారేపల్లి గ్రామానికి చెందిన చిరునోముల రామారావు - హైమావతి దంపతులు శనివారం బీరువా వితరణగా అందజేశారు. రామారావు మనవడు విహాన్‌రామ్ పుట్టినరోజు సందర్భంగా రూ.20వేలు విలువైన బీరువా ను ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణకు అందించారు. అనంతరం ఆలయ పూజారి మల్లికా ర్జున శర్మ ఆధ్వర్యంలో గోత్రనామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకటేశ్వర్లు, పండరి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థులు


కేటీపీఎస్‌ను సందర్శించిన విద్యార్థులు

మధిర: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మడుపల్లి హైస్కూల్ విద్యార్థులు శనివారం పాల్వంచ కేటీపీఎస్, కిన్నెరసాని ప్రాజెక్టులను సందర్శించారు. పీఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ మందడపు శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో విద్యుత్ ఉత్పాదనకు సంబంధించిన అన్ని విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఖమ్మం డీఈఓ సోమశేఖర్ శర్మ, సెక్టోరల్ ఆఫీసర్ భాను ప్రకాష్, సీఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓ ప్రభాకర్ కు పాఠశాల హెచ్‌ఎం తోట నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం

తల్లాడ: మండలంలోని పినపాకలో నూతనంగా నిర్మించిన సోమలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం వైభవంగా జరగనుంది. సోమలింగేశ్వర స్వామి, పార్వతి దేవి దేవతా మూర్తుల ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉదయం 10:32 గంటలకు బ్రహ్మశ్రీ గోవింద శర్మ(బాసర) కులకర్ణి నిఖిల్ దత్తా ఉపాసకుల ఆధ్వర్యంలో పూజలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ పులి నారాయణరావు తెలిపారు. గత రెండు రోజుల నుంచి మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయని, చివరి రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీపీఎం పోరు ఆగదు

ఎర్రుపాలెం: మతోన్మాద, కార్పొరేట్ శక్తులపై సీపీఎం పోరాటం ఆగదని ఆ పార్టీ డివిజన్ నాయకుడు పాపినేని నర్సయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ 24వ అఖిలభారత మహాసభలు తమిళనాడులోని మదురైలో ఏప్రిల్ 2 నుంచి 6 వరకు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరయ్య, మండల కార్యదర్శి ప్రభాకర్, నాయకులు జోగయ్య, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, బసవయ్య పాల్గొన్నారు.

23న ప్రపంచ బ్రహ్మా చైతన్య దినోత్సవం

మధిర: మధిర పట్టణంలోని సాయి పసురా ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ బ్రహ్మా చైతన్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సహజయోగ గురువు నాగలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుండలనీ జాగృతి ద్వారా ఆత్మసాక్షాత్కారం పొంది శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఉన్నతి లభిస్తుందని పేర్కొన్నారు. ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు ఉచితంగా సహజయోగ ధ్యానం నేర్పించడం జరుగుతుందని తెలిపారు.

ఆందోళన అవసరం లేదు


పంటను పరిశీలిస్తున్న అధికారులు, ఆత్మకమిటీ సభ్యులు

బోనకల్: మండలంలోని బోనకల్ బ్రాంచ్ కెనాల్ చివరి ఆయకట్టు భూముల్లో సాగుచేసిన మొక్కజొన్న పైర్లను ఏఈఓ రజిత, ఆత్మకమిటీ సభ్యుడు పాపారావు పరిశీలించారు. ఐదురోజులుగా సాగర్ నీరు వస్తున్నా.. ఆళ్లపాడు మైనర్ కాలువకు సాగర్ జలాలు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. దీంతో వారు మాట్లాడుతూ.. సాగుచేసిన ప్రతీ ఎకరాకు నీరు చేరుతుందని, ఎవరూ ఆందోళన చెందొద్దని తెలిపారు. ఈ సదర్భంగా విషయం తెలుసుకున్న ఆత్మకమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు మరో మూడురోజులు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులకు తెలుపగా.. స్పందించిన వారు రైతుల పంట పొలాలు ఎండిపోకుండా కాపాడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, నరేష్, అబ్బయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రానివ్వొద్దు..

బోనకల్: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని గ్రామపంచాయతీల్లో ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయనతో పాటుగా ఎంపీడీఓ రమాదేవి పాల్గొని మాట్లాడారు. నర్సరీల నిర్వాహణ, ఈజీఎస్ పనుల చేసే కూలీలకు ఎండ దెబ్బ తగలకుండా సదుపాయాలపై ఎంపీడీఓ రమాదేవి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీఓ శాస్త్రీ, ఏంఈఓ దామాల పుల్లయ్య, ఏపీఓ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గోపి

సత్తుపల్లిటౌన్: రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అధ్యాపకుడు మన్నేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో సమర్పించిన స్టూడెంట్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోపి తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కోఆర్డినేటర్ పద్మరాణి, వీరారెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి పరామర్శ

ముదిగొండ: ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి(64) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫోన్‌లో హరిప్రసాద్‌ను పరామర్శించారు. అలాగే, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సైతం సంతాపం ప్రకటించారు. అంతేకాక ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్సీ వెంకటవీరయ్య, జెడీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కార్పొరేటర్ నాగండ్ల కోటితో పాటు వివిధ పార్టీల నాయకులు బచ్చు విజయ్‌కుమార్, రవికిరణ్, దేవభక్తుని కిషోర్, ప్రదీప్, నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, పోట్ల వెంకటప్రసాద్, మందరపు వెంకన్న, లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్‌గౌడ్, మీగడ శ్రీనివాస్ తదితరులు నాగమణి మృతదేహం వద్ద నివాళులర్పించి హరిప్రసాద్, కుటుంబీకులను పరామర్శించారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

ముదిగొండ: మండలంలోని వల్లాపురంలో మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లను తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ పరిశీలించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మాదవశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిపించాలి

ఎర్రుపాలెం: నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ పీఆర్టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపల్లి మదన్‌మోహన్‌రెడ్డి, మారపాక బాబురావు కోరారు. శనివారం పాఠశాలల్లో ప్రచారం నిర్వహించగా జంగా గురునాథరెడ్డి, వెల్లంకి నాగరాజు, పాటి బాలకృష్ణ, సీతాకుమారి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పంటలను కాపాడాలి

ఎర్రుపాలెం: కట్లేరు ప్రాజెక్టుకు తక్షణమే సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శీలం కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో వారు మాట్లాడారు. రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలకు సాగునీరు అందించకపోతే ఎండిపోయే అవకాశం వీలుందన్నారు. నాయకులు మస్తాన్‌వలీ, హుస్సేన్, రామకృష్ణ, కృష్ణారెడ్డి, కాశేశ్వరరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి అండగా..

చింతకాని: మండలంలోని లచ్చగూడెంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నెర్సుల ఎల్లయ్య కుటుంబాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సూచనలతో కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. ప్రభుత్వం బాధిత రైతు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ కె.గోవిందరావు ఎల్లయ్య కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, కె.గోపి, వెంకటేశ్వర్లు, జి.రమేష్, పాషా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సంతాపం..

బోనకల్: మండలంలోని రావినూతలకు చెందిన వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు చెన్నా నరసింహారావు(78) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. అలాగే, చెన్నా నాగేశ్వరావు సతీమణి కమలేశ్వరి(70) కన్నుమూశారు. ఈమేరకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చేడె వెంకటేశ్వరావుతో పాటు గుర్రం పూర్ణచందర్ రావు, కమలకుమార్ తదితరులు మృతదేహాల వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. నాయకులు వెంకటేశ్వరావు, గోపి, సీతరాములు, జనార్దన్‌రావు, శ్రీను, చింటూ పాల్గొన్నారు.